19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 07 డిసెంబర్ 2024 పేజీలు : 8



### బడుగు బలహీన వర్గాల

## ఆశాజ్యోతి బాబా సాహెబ్

**ధర్మపురి చురకలు న్యూస్ :** బడుగు బలహీన వర్గాలకు భరోసా కల్పిస్తూ, వారి సర్వతోముఖ వికాసానికి నిరంతరం కృషి చేసిన మహనీయుడు బాబా సాహెబ్ అంబేద్కర్ అని ధర్మపురి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చిలుముల లావణ్య లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం మార్కెట్ కమిటి చైర్ పర్సన్ లావణ్య ఆధ్వర్యంలో మార్కెట్ కమిటి కార్యాలయ ఆవరణలో రాజ్యంగా రూపకర్త, సమ సమాజ నిర్మాణ దార్శనికుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ లావణ్య మాట్లాడుతూ... వివక్షకు వ్యతిరేకంగా తన జీవితకాలం పోరాడిన అంబేద్కర్ అజరామర కీర్తిని గుర్తు చేసుకు న్నారు. బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి, రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా దేశానికి వారందించిన సేవల ను, అనితర సాధ్యమైన కృషిని స్మరించు కున్నారు. దేశ స్వాతంత్ర్య అనంతర కాలంలో ప్రపంచానికే ఆదర్శవంతమైన స్వయంపాలన కోసం రాజ్యాంగాన్ని అందించారని తెలిపారు. ఆర్థిక సామాజిక రాజకీయ సాంస్కృతిక తదితర రంగాల్లో అణగారిన వర్గాలకు సమాన వాటా సమ న్యాయం దక్కేలా రాజ్యాంగాన్ని పొందుప రచడంలో బాబాసాహెబ్ కనబరిచిన దార్శ నికత మహోన్నతమైనదని కొనియాడారు. అంటరాని వర్గాలుగా తర తరాలుగా వివక్షకు గురవుతున్న దళిత సమాజాన్ని ఆర్థికంగా బలోపేతం చేసి వారి సామాజిక గౌరవం ఇనుమడింప చేసే దిశగా అంబేద్కర్ స్ఫూర్తి దళిత జీవితాల్లో వెలుగులు నింపిందని తెలిపారు. రిజర్వే షన్ అనుగుణముగా ప్రస్తుతం ధర్మపురి మార్కెట్ కమిటి చైర్ పర్సన్ గా నియమితుల మయ్యామని గుర్తు చేశారు. వైస్ చైర్మన్ సంగ నర్సింహులు, పాలకవర్గ సభ్యులు గంధం రాజయ్య, రఫీయొద్దీన్, ఏనుగు జోగి రెడ్డి, కాశెట్టి రాజేష్, గునిశెట్టి అంజయ్య, దైత శ్రీనివాస్, జిల్లా వక్ఫ్ బోర్డు సభ్యులు షబ్బీర్, మండల కాంగ్రెస్ ఉపాధక్ష్యులు వేముల రాజేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అప్పం తిరుపతి , టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిపిరిశెట్టి రాజ శేష్, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

### అంబేద్కర్ ఆశయసాధనకు

## ప్రతిఒక్కరూ కృషి చేయాలి

**పట్టభద్రుల ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 6 :** అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతిఒక్కరు కృషి చేయాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి అన్నారు. శుక్రవారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా తహసీల్ చౌరస్తాలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో భారతదేశం గుర్తింపు పొంది కీర్తిప్రతిష్టలు పొందడానికి కారణం నవభారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్.అంబేద్కర్ అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కల సహకారం అయిందంటే అంబేద్కర్ చొరవనేని, అంబేద్కర్ నాడు దూరదృష్టితో రాజ్యాంగంలో ఆర్టికల్ 4 అనుగుణంగా నూతన రాష్ట్రాల ఏర్పాటులో రాష్ట్రాలకు ప్రమేయం లేకుండా కేవలం కేంద్ర ప్రభుత్వం పరిధిలో నిర్ణయం తీసుకునేబడే విధంగా నూతన రాష్ట్రాల ఏర్పాటు గాని, సరిహద్దు మార్పు గాని జాతీయస్థాయి కేంద్ర ప్రభుత్వం పరిధిలో చేర్చడం ద్వారానే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కల సకరమైందన్నారు. సామాజిక నిర్మాణం లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రంలో చేయబ డుతున్న జాతీయ రాజకీయ కులగణణ అనేది కేవలం సర్వేలకే పరిమితం కాకుండా ఎవరి హక్కులు లభింపచేయబడే విధంగా సమాజంలో నిరుపేదలు, దళితులు, బలహీనవర్గాల

-2లో

### రానాపూర్ చేరిన

## మావోయిస్టు వేగోళపు మల్లయ్య శవం

**-కన్నీటి పర్యంతమైన రానాపూర్**

**-గ్రామస్తుల రోదనలు మిన్నంటాయి**




చురకలు ప్రతినిధి కమాన్ పూర్ డిసెంబర్ 6. ఎన్కౌంటర్లో మృతి చెందిన మావోయిస్టు ఏ గోలపు మల్లయ్య ఏలియాస్ మధు, కోటి కమలాకర్, శవం స్వగ్రామానికి శుక్రవారం సాయంత్రం చేరడంతో రానాపూర్ లో రోదనలు మిన్నంటాయి. ఈనెల 1న ములుగు జిల్లా ఏటూరునాగారం చల్పాక అడవుల్లో పోలీసుల కాల్పుల్లో మృతి చెందిన ఏ గోలపు మల్లయ్య ఏలియాస్ మధు ఏరియాస్ కోటి ఏలియాస్ కమలాకర్ శవం గ్రామంలోకి రాగానే గ్రామంలో ని ప్రజల రోదనలతో రాణాపూర్ గ్రామం ఒకేసారి దద్దరిల్లింది. మల్లయ్య తో పాటు మరో ఆరుగురిని ఎన్కౌంటర్ కాక చిత్రహింసలకు గురిచేసి పోలీసులు పట్టుకొని చంపారని కోర్టులో రీ పోస్టుమార్టంకు వేయగా ఈనెల 5న కు కోర్టు ఆదేశాలు జారీ చేసింది. గతంలో పోస్టుమార్టం చేసిన రిపోర్టు ఇప్పటివరకు ప్రభుత్వానికి అందలేదని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. కాగా శుక్రవారం హైకోర్టు అద్వకేట్ ముందు మరియు కుటుంబ సభ్యుల ముందు మృతుని యొక్క ఫోటోలు మరియు వీడియో గాయాలు పూర్తిగా తీసిన అనంతరం ఏటూరు నాగారం వద్ద శవాన్ని గ్రామస్తులకు కుటుంబ సభ్యులకు అప్పగించారు. అలాగే మల్లయ్య మృతదేహం గ్రామంలోకి రాగానే మల్లయ్య అమర్హై అనే నినాదాలతో మార్మోగిపోయింది. అలాగే మల్లయ్య అంతిమ యాత్ర ఉదయం రానాపూర్ గ్రామంలో నిర్వహించడం జరుగుతుందని కుటుంబ సభ్యులు తెలియజేశారు. అలాగే గ్రామస్తులంతా అంతిమ చూపు కోసం బారులు తీరి శవం వద్ద రోదనలు చేశారు. 32 సంవత్సరాల సుదీర్ఘం అనంతరం మృతదేహం రానాపూర్ గ్రామానికి రావడంతో గ్రామస్తులంతా విషాద వదనంలో మునిగిపోయారు. అలాగే శనివారం రోజున ఉదయం రాణాపూర్ లో 10 గంటలకు అంతిమయాత్ర ప్రారంభమవుతుందని కుటుంబ సభ్యులు తెలియజేశారు.







## అయ్యప్ప భక్తులకు అన్నదానం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ డిసెంబర్ 6 :** కమాన్ పూర్ మండల సీనియర్ పాత్రికేయుడు జబ్బర్ ఖాన్ ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని అయ్యప్ప స్వాములకు నిర్వహించారు. కమాన్ పూర్ మండలంలోని గుండారం గ్రామంలో గల ఆంజనేయ స్వామి ఆలయంలో పలువురు అయ్యప్ప స్వామి మాల ధారణ స్వాములకు మధ్యాహ్నం భిక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సాన రామకృష్ణారెడ్డి, ఎంపీడీవో జీ లలిత ఎంపీ ఓ భాస్కర్ అయ్యప్ప భక్తులు రమణారెడ్డి సుధాకర్ రావు, గోపాల్ రావు క్రాంతి బాబు, బాణాల, తిరుపతి, అనవేద లక్ష్మీరాజం బాణాల కుమార్ ప్రశాంత్ గౌడ్, పిసి శ్రీనివాస్, సతీష్, పాశం ఓదెలు యాదవ్, మణికంఠ, తోపాటు దండే సదయ్య గుల్లం సతీష్ గుల్లం హరీష్లు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యాన్ని ప్రభుత్వం కాపాడుతుంది



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 06 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ గ్రామంలో శుక్రవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎస్కే సాబేర బేగం పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తుందన్నారు నిరుపేదల కోసమే ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కుల రూపంలో పంపిణీ చేయడం జరుగుతుందన్నారు పేద ప్రజల కోసం నిమ్స్ లో అత్యవసర చికిత్సకు ఎల్ఓసిని కూడా మంజూరు చేయడం జరుగుతుందన్నారు రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద పది లక్షల వరకు ఉచితంగా వైద్యం చేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ మాజీ ఉపసర్పంచ్ మహేందర్ కార్యదర్శి ఎస్కే గఫార్ నాయకులు నిమ్మమల్లారెడ్డి పరుశరాములు నిమ్మ నారాయణరెడ్డి దొమ్మాటి రాజు తదితరులు పాల్గొన్నారు

## యూత్ కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా బొంకూరి అవినాష్



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ డిసెంబర్ 6.:** కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం యూత్ కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగాపెద్దపల్లి పట్టణానికి చెందిన బొంకూరి అవినాష్ భారీ మెజార్టీతో ఎన్నికయ్యారు. ఆన్ లైన్ పద్ధతిలో ఇటీవల నిర్వహించిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో జిల్లా అధ్యక్ష పదవికి బొంకూరి అవినాష్ పోటీ చేయగా, 7011 ఓట్ల భారీ మెజారిటీతో అధ్యక్షునిగా గెలుపొందారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి, పెద్దపల్లి ఎంఎల్ఏ విజయరామణారావు కి జిల్లా పార్టీ అధ్యక్షులు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ కి, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ కి, మినిమం వెజ్ బోర్డ్ చైర్మన్ జనక్ ప్రసాద్ కి , పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ కి , దుద్దిల్ల శీను బాబు కుఅవినాష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అవినాష్ ఎన్నిక పట్ల పెద్దపల్లి జిల్లాలోని కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యూఐ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# యూత్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట డిసెంబర్ 06 :** ఎల్లారెడ్డిపేట మండల యూత్ కాంగ్రెస్ పార్టీ బలో పేతానికి కృషి చేస్తానని ఓటింగ్ ద్వారా 630 ఓట్లు సాధించి విజయం సాధించిన ఎల్లారెడ్డిపేట మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోత్తూరి శివ గౌడు అన్నారు, ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది, ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పోత్తూరు శివ గౌడ్ ను బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య పార్టీ శ్రేణులు కలిసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రవేశపెట్టిన పథకాలను ప్రతి వ్యక్తికి అందేలా కృషి చేస్తానని అన్నారు, ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివ గౌడును పార్టీ కార్యకర్తలకు పరిచయం చేశారు అలాగే ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన భానువతు రాజు నాయక్ కు శుభాకాంక్షలు తెలిపారు రానున్న రోజులలో యువత కాంగ్రెస్ పార్టీ కోసం శ్రమించాల్సి ఉందని స్థానిక ఎన్నికలలో యువతకు ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ షేక్ సబేర బేగం ఉపాధ్యక్షులు గుండాటి రామ్ రెడ్డి, డైరెక్టర్లు శ్రీనివాస్ గంట చిన్న లక్ష్మి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్ లింగం గౌడ్, గిరిధర్ రెడ్డి, మర్రి శ్రీనివాసరెడ్డి పందిర్ల సుధాకర్ గౌడ్ పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుపతి గౌడ్ శ్రీనివాస్ గౌడ్ సంతోష్ గౌడ్ గుర్రం రాములు నవీన్ నాయక్ ఎండి రఫీక్ తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి

**మొదటి పేజీ తరువాయి...**వారందరికీ జనాభా ప్రతిపాదికన హక్కులు, రాజకీయ అంశం.కల్పించడంతో పాటు వారికి కావాల్సిన విద్య, ఉద్యోగాల కల్పనలో కూడా విధులు వెచ్చింపు కూడా ప్రధానమన్నారు. జనాభా గణనలో కులగణన కూడా చేర్చగలిగితే సమాజంలో ఏవర్గం ఏమేరకు అభివృద్ధి చెందింది. ఏమేరకు ముందుకు పోవాల్సి ఉందనేదని తెలుస్తుందన్నారు. ఆవిధంగా చర్యలు చేపట్టినప్పుడే అంబేద్కర్కు నిజమైన నివాళ్లు అర్పించిన వారిమి అవుతామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండ శంకర్, టి. విజయలక్ష్మి దేవేందర్రెడ్డి, కౌన్సిలర్లు దుర్గయ్య, హన్మాండ్ల జయశ్రీ, ఎమ్మార్పీఎస్, మాలమహానాడు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి ఆధ్వర్యంలో....

జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ వర్థంతిని పురస్కరించుకొని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా. బోగ శ్రావణి శుక్రవారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆముద రాజు, వీరబత్తిని అనిల్, సాంబారి కళావతి, మమత, పవన్సింగ్, రాజేందర్, వినిత్ గౌడ్, మహేష్, రాజేష్, వంశీ, రవితేజ, రాజ్ పాల్, రమేష్, కవిత, విష్ణు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ ఆధ్వర్యంలో.....

జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్రావు, మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ లు శుక్రవారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్రచించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ ద్వారానే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కల సాకారమైందని, రాజ్యాంగ విధానంతో పేద, బడుగు, బలహీన, మైనార్టీ వర్గాలకు సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందుతున్నాయని, రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. మాజీ సీఎం కేసిఆర్ హైద్రాబాద్లో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరు ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు. నాయకులు గంగాధర్, ఆనందావు, తేలు రాజు, వోల్లెం మల్లేశం, శీలం ప్రియాంక ప్రవీణ్, సాయి రెడ్డి, గంగా రెడ్డి, సత్యంరావు, కిషోర్, గంగాధర్, సన్నిత్రావు, భగవాన్, ప్రతాప్, రహమాన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## షాద్ నగర్ ఎమ్మెల్యే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన ఎమ్మెల్యే సంజయ్



**చురకలు విలేఖరి జగిత్యాల,డిసెంబర్,06** కొన్ని సామాజిక మాధ్యమాలలో ఈరోజు షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వెలమ కులాన్ని కించపరుస్తూ మాట్లాడడం బెదిరించడం వినడం జరిగిందని ఇది చాలా దురదృష్టకరమని జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అన్నారు..ఒక శాసనసభ్యునిగా బాధ్యతాయుతమైన పదవిలో ఉండి ఒక కులాన్ని కించపరుస్తూ మాట్లాడడం బాధాకరమని,వెలమ సామాజిక వర్గం సమాజంలో అన్ని కులాలతో మతాలతో కలిసి ఉండి, ఉమ్మడి రాష్ట్రంలో, తెలంగాణలో అసెంబ్లీ ఎంతోమంది వెలమ సంఘ నాయకులు ఉన్నత పదవులు పొందారని ప్రజల ఆశీస్సుల తోనే ఖర్చు సాధ్యం అన్నారు.అన్ని కులాలతో సత్సంబంధాలు కలిగి ఉండే వెలమకుల సభ్యులను కించపరుస్తూ మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా. అన్ని వర్గాల ప్రజలు కూడా ఖండించాల్సిన అవసరం ఉందనీ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ని మందలించాలని, భవిష్యత్తులో కులాన్ని మతాన్ని లక్ష్యం గా చేసి మాట్లాడడం పునరావృతం కాకుండా చూడాలని కోరారు.

## రామగిరిలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ డిసెంబర్ 6.:** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యా ల గ్రామం లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు మరియు తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ, అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా మనకు సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం వంటి మౌలిక హక్కులు అందాయి. ఈ హక్కులను మరియు రిజర్వేషన్లను కాపాడటం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. అందరికి సమాన అవకాశాలు అందుబాటులో ఉండేలా పనిచేయడం ద్వారా అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చేందుకు ప్రతి ఒక్కరూ శ్రమించాలన్నారు. ఈకార్యక్రమంలో సుంధిల్ల శంకర్ రాము శంకర్ వెంకటస్వామి లింగయ్య పాల్గొన్నారు.

# సీనియర్ సిటీజేన్స్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**చురకలు విలేకరి,జగిత్యాల డిసెంబర్6 :** భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ సంస్కరణ లకు ఆద్యుడని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ అన్నారు. శుక్రవారం అసోసియేషన్ జిల్లా కార్యాలయం కౌన్సెలింగ్ కేంద్రంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ సామాజిక చట్రంలో దురాచారాల పేరుతో



నలిగిపోయిన వారిని ఉద్ధరించే రీతిలో భారత రాజ్యాంగ రూపకల్పన జరిగిందన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితోనే ప్రత్యేక తెలంగాణా సాదించుకున్నామ న్నారు. రాజ్యాంగంలో సార్వత్రిక ఓటు హక్కును కల్పించిన అంబేద్కర్ పోరాడితినే రాజువు,అమ్ముకుంటే బానిసవు అవుతావని చైతన్య సందేశ మిచ్చిన మహనీయుడని కీర్తించారు. అంబేద్కర్ స్ఫూర్తితో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు దళిత,బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి చిత్తశుద్ధితో ప్రయోజన పథకాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాతం,కోశాధికారి వేల్ముల ప్రకాష్ రావు,ఉపాధ్యక్షుడు పి.సి.హన్మంత్ రెడ్డి పెన్షనర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,,ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్,,దిండిగాల విట్టల్,ఎం.డి.యాకూబ్,సీనియర్ సిటీజేన్స్, పెన్షనర్ల,వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పట్టుదలతో ప్రభుత్వ జాబ్ కొట్టిన వదినమరదళ్ళు

**-సన్మానించి అభినందించిన నాయకులు**

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, డిసెంబర్ 6 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రానికి చెందిన చెల్లెలు,అన్న కూతుర్లు బండారి సాహితి, సిరిపురం స్వాతిక,అనే వదిన మరదలు ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్-4,పరీక్షల్లో ప్రతిభ కనబరచి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. బండారు సాహితీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ సంస్థలో జూనియర్ అసిస్టెంట్ గా, సిరిపురం సాత్విక సింగరేణి లో సివిల్ ఇంజనీ యర్ ఉద్యోగానికి ఎంపికయ్యారు. వీరి



ప్రతిభను గుర్తించి ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మన్ కుమార్ ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన వీరిద్దరికీ సన్మానంచేసి అభినందించాలని పార్టీశ్రేణులను ఆదే శించగా శుక్ర వారం వెల్గటూర్ కాంగ్రెస్ నాయకులు వీరిని ఘనంగా శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగాల కు ఎంపికైన వారు మాట్లాడుతూ తల్లిదండ్రుల ప్రోత్సాహం తో పాటు విద్యనే ర్పిన గురువులే తమ సక్సెస్ కు కారణమని తెలిపారు. బండారి సాహితీ తండ్రి సహదేవు, సిరిపు రం సాత్విక తండ్రి సతీష్ లు మాట్లాడుతూ తమ పిల్లలు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నా రు. ఈ కార్యక్రమంలో వెల్గటూర్ మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్,మాజీ ఉప సర్పంచ్ గుండా టి సందీప్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జూపాక ప్రవీణ్, బీసీసెల్ అధ్యక్షులు బందెల ఉదయ్ గౌడ్ జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ గండ్ర శ్రీకాంత్ రావు, ఆలయ కమిటీ చైర్మన్ మెరుగు నరేష్ గౌడ్, వెలగందులసంతోష్ ద్యావనపల్లి శ్రీనివాస్, లకుమల్ల సాయి,గట్ల రాము, కస్తూరి హరి, మూగల రమేష్, రేణిగుంట నర్సయ్య, ద్యావనపల్లి అశోక్, బండారి సహదేవ్, సిరిపురం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# గోకుల్ ట్రస్ట్ ద్వారనే యాదవ సంఘ అభివృద్ధి,సభ్యత్వ నమోదు

**-యాదవ మహా సభ జిల్లా అధ్యక్షులు పలుమారు మల్లేష్ యాదవ్**

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, డిసెంబర్, 6 :** గోకుల్ ట్రస్ట్ ద్వారనే యాదవ సంఘం కమిటీలను ఏర్పాటు చేసి సభ్యత్వ నమోదు చేపడ తామని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అద్యక్షులు పలుమారు మల్లేష్ యాదవ్ అన్నారు. అఖిల భారత యాదవ మహా సభ వెల్గటూర్ మండల అధ్యక్షులు మాచర్ల రాజేందర్ యాదవ్ అధ్యక్షతన కోటిలింగాల లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అఖిల భారత యాదవ మహాసభ గ్రామ శాఖ అధ్యక్షులు



మండల శాఖ అధ్యక్షుల ద్వారా ఇప్పటికే గోకుల్ ట్రస్ట్ ను రిజిస్ట్రేషన్ చేశామన్నారు .దీని ద్వారా గ్రామ యూనిట్ గా మెంబర్షిప్ అనేది గోకుల్ ట్రస్టు ద్వారానే జరుగుతుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. యాదవ సంఘం పేరుతో ఇప్పటికే కొంత మంది ఊరూరుకు తిరుగుతూ మెంబర్షిప్ అని చెప్పి 200 వసూల్ చేస్తున్నారు. వారి చర్యలు యాదవకులం ను విచ్ఛిన్నం చేసేలా ఉన్నా యని విమర్శించారు. యాదవసంఘం నాయకుల పేరుతో కొంత మంది కులవిచ్చిన్నం చేసి లబ్ధి పొందే ప్రయత్నం చేస్తున్నారని ఆందోళ న వ్యక్తం చేశారు. యాదవ కులం మధ్య విభేదాలు సృష్టించడానికి ప్రయత్నం చేసే వారి చర్యలను అఖిల భారత యాదవ మహాసభ తరుపున ఖండిస్తున్నట్లు ప్రకటించారు. గతంలో యాదవులకు ప్రభుత్వం ద్వారా బేడ్ పాలక బీమా, గొర్రెలకు ఇన్సూరెన్స్ అమలవుతుండేదని, అట్టి పథకమును బీ ఆర్ ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల పుట్టించుకోలేదని విమర్శించా రు. ఈ ప్రభుత్వం బేడ్ పాలక బీమాను అమలు చేయాలని గొర్రెలకు ఇన్సూరెన్స్ పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కరీంనగర్ నుంచి జగిత్యాల జిల్లాగా విభజన జరిగింది. జగిత్యాల లో గొర్రెల కాపరుల సహకార యూనియన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గొర్రెల మేకల మార్కెట్ యార్డులను ప్రతి నియోజకవర్గా నికి ఒకటి ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్య క్రమంలో జిల్లా కార్య దర్శి ముక్కెర కుమార్ యాదవ్,సంగ కుమార స్వామి మాచర్ల రాజేందర్, ఎలుక రాజు యాదవ్, నక్క లక్ష్మన్ యాదవ్, యాగండ్ల గంగన్న ,గోపు పోచయ్య, రాపాక మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# డాటా ఎంట్రీ నమోదు తప్పులు లేకుండా చేయాలి

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

**చురకలు విలేకరి, మల్లాపూర్, డిసెంబర్ 6 :** డాటా ఎంట్రీ నమోదు ప్రక్రియను తప్పులేకుండా చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్



మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమగ్ర ఇంటింటి సర్వే డాటా ఎంట్రీని జిల్లా కలెక్టర్ ఆసక్తికంగా తనీకి చేశారు. నమోదు అధికారులకు ఆదేశించారు. శుక్రవారం ప్రక్రియను తప్పులు లేకుండా చేపట్టాలని ఆదేశించారు. వార్డులో ఉండవలసిన డాటా కంటే ఎక్కువ మంది నమోదు అయినట్లయితే ఆ జాబితాను మళ్లీ యధావిధిగా వార్డు వారిగా సరి చేసి పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, తహసీల్దార్ వీర్ సింగ్, ఎంపిడివో జగదీష్, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాల కోసం కృషి చేయ్యాలి

**-ఇబ్రహింపట్నం తహశీల్దార్ ప్రసాద్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం డిసెంబర్ (06) :** అంబేద్కర్ ఆశయల కొసం కృషిచేయ్యలని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం తహశీల్దార్ ప్రసాద్ అన్నారు. శుక్రవారం ఇబ్రహింపట్నం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద అంబెడ్కర్ విగ్రహం కు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ వివక్షకు వ్యతిరేకంగా తన జీవితకాలం పోరాడిన అంబేద్కర్ అజరామర కీర్తిని గుర్తుచేశారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా దేశానికి వారందించిన సేవలను, అనితర సాధ్యమైన కృషి చేసరన్నారు. గోదుర్, తిమ్మపుర్, యామపుర్, తిమ్మపుర్ తండ,ఫకిర్ కోండాపుర్,వేములకుర్తి, బర్దిపుర్, ములరాంపుర్, ఎర్దండీ, కోమటికోండాపుర్,వర్షకోండ, డబ్బ,అమ్మకపెట్, ఇబ్రహింపట్నం, ఎర్రపుర్,కేశాపుర్,కోజన్ కోత్తుర్ గ్రామలలో ఎస్సీ సంఘ ల అధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి నిర్వహించుకున్నారు. ఈకార్యక్రమంలో పలు గ్రామాల ప్రజాప్రతినిధులు ,ఎంపీడీఓ సాంబరి చంద్రశేఖర్ పలు సంఘల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి అంటే వల్లమాలిన అభిమానం

**-తొగుట పీఠాధిపతి మదనానంద సరస్వతీ స్వామి**

**రామ కిష్టయ్య సంగన భట్ల...**



భారతీయ ప్రాచీన సంస్కృతికి, సనాతన సాంప్రదాయాలకు అనాదిగా నిలయమైన గోదావరీ తీరస్త పవిత్ర క్షేత్రం తీర్థం అంటే తమకు వల్లమాలిన అభిమానమని తొగుట పీఠాధిపతి పరమ హంస పరివ్రాజకాచార్య శ్రీ శ్రీ శ్రీ మదనానంద సరస్వతీ స్వామి ఉద్ఘాటించారు. ధర్మపురి క్షేత్రంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్థానిక అన్నపూర్ణ సేవా సమితి భవనంలో భక్తులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ధర్మం, సంస్కృతి, సంప్రదాయాలు వారసత్వ సంపదలని, వాటికి ఆలవాలమైన ధర్మపురి క్షేత్రం ధర్మాన్ని నోట పలికించే ధర్మపురి నామాంకిత క్షేత్రం అని వివరించారు. మానవ జన్మ కోటి జన్మల పుణ్య ఫలం అని, మాట మాట్లాడే ఒకే జన్మ అనీ, అంతర్గత పరమాత్మని చూస్తూ, ప్రేమతో నవ్వుతూ మాట్లాడాలని హితవు పలికారు.

**ధర్మపురి స్వామి సన్నిధిలో తొగుట పీఠాధిపతి**

శ్రీ గురు మదనానంద సరస్వతీ పీఠాధితులు శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతీ స్వామి శుక్ర వారం ధర్మపురి దేవస్థానాన్ని సందర్శించారు. భక్త జనం తోడురాగా దేవ స్థానం పక్షాన వేద పండితులు, అర్చకులు తోడురాగా దేవస్థానానికి వెళ్లారు. వివిధ ఆలయాల అర్చకులు, వేద పండితులు ఆలయ సంప్రదాయాల ప్రకారం పీఠాధిపతికి పూర్ణ కుంభ స్వాగతం పలికారు. దేవస్థానం లోని ప్రధానాలయాలైన శ్రీయోగానంద నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం పక్షాన పీఠాధిపతికి స్వాముల ప్రసాదాలు అందజేసి ఆశీస్సు అందుకున్నారు. భక్తులకు ప్రసాదం అందజేశారు.

# సీనియర్ పాత్రికేయులు కట్ట శ్రీనివాస్ మృతి

**చురకలు విలేకరి,గొల్లపల్లి, డిసెంబర్ 6 :** గొల్లపల్లికి చెందిన సీనియర్ పాత్రికేయులు కట్ట శ్రీనివాస్ శుక్రవారం మృతి చెందారు. గత మూడు నెలలుగా క్యాన్సర్ వారితో బాధపడుతున్న శ్రీనివాస్ శుక్రవారం కరీంనగర్ ఆసుపత్రిలో మృతి చెందారు. పాత్రికేయ రంగంలో గత 20 సంవత్సరాలుగా సేవాలాందిస్తూ, పలు ప్రముఖ దినపత్రికల్లో పనిచేశారు. శ్రీనివాస్ మృతి పాత్రికేయ రంగానికి తీరనీ లోటని పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు.



# విద్యార్థులకు స్టేషనరీ అందజేత



**చురకలు విలేకరి,కోరుట్ల, డిసెంబర్ 6 :** కోరుట్ల మండలంలోని చిన్న మెట్ పల్లి ప్రాథమిక, జిల్లా పరిషత్ పాఠశాలల్లో శుక్రవారం ఆశ్రీ సొసైటీ ఫౌండెషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్స్, స్టేషనరీ వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆశ్రీ సొసైటీ ఫౌండర్ ప్రపూర్ణ కిషోర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అండగా ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రతి ఒక్కరూ ఉన్నత చదువులు చదవాలని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూడా అన్ని అవకాశాలను పొంది ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్ ,గ్రామస్తులు సందిరెడ్డి తిరుపతి, విజయ్, భూమేష్,మహేష్, ఋతిక్, ఉపాధ్యాయులు రమేష్, శశిధర్, నాగరాజు,శివప్రసాద్, రాజేశ్వర్ రెడ్డి,విద్యార్థులు పాల్గొన్నారు.

# భక్తుల కొంగు బంగారం.. మల్లికార్జున ఆలయం





**చురకలు విలేకరి, గొల్లపల్లి, డిసెంబర్ 6 :** భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతున్న శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణం అత్యంత వైభవంగా శుక్రవారం మల్లన్న పెటలో నిర్వహించారు. జగిత్యాల జిల్లా కేంద్రానికి అతి సమీపంలో గొల్లపల్లి మండలం మల్లన్న పేటలో మల్లికార్జున స్వామి ఆలయం కలదు. ప్రతి సంవత్సరం మార్గశిర మాస శుద్ధ పంచమి నుంచి ఏడు వారాలపాటు (ఆది బుధ) ఉత్సవాలు ఈనెల 29 వరకు కొనసాగుతాయి. స్వామిని దర్శించుకొని, మొక్కులు చెల్లించుకునేందుకు అనేక దూర ప్రాంతాల్లోని భక్తులు వచ్చేస్తుంటారు. ప్రతి సంవత్సరం దినదినాభివృద్ధి చెందుతున్న మల్లన్న పేట ఉత్సవాలకు వేదిక అయింది. ఉత్సవాలలో దండి వారంకు ప్రత్యేకంగా వేలాది సంఖ్యలు భక్తులు విచ్చేస్తుంటారు.

మల్లన్న ఆలయానికి గల ప్రాముఖ్యత... మల్లన్న పేట పేరుకు చరిత్ర గలదు. ఆ గ్రామంలో పలురు రు దొంగలు ఇళ్లలోకి చొరబడి దొంగ దొంగతనం చేసి పారిపోతున్నారు. గమనించిన గ్రామస్తులు దొంగలను వెంబడించడంతో వారు అక్కడే ఉన్న బండరాలను చాటు చేసుకుని తప్పించుకున్నారు. ఆ సమయంలోనే అక్కడ బండకు మల్లన్న స్వామి విగ్రహం కనబడటంతో గ్రామస్తుల భారి నుండి రక్షిస్తే ఆలయ నిర్మిస్తామని మొక్కుకోవడంతో సురక్షితంగా బయటపడ్డారు. వెంటనే అక్కడే ఉన్నారా బండరాళ్లతో రాత్రికి రాత్రే గుడికి నిర్మించాలని, అందుకే దొంగ మల్లన్న పేరు వచ్చినట్లు గ్రామస్తులు పేర్కొంటారు. శాసనాల ప్రకారం కాకతీయుల కాలంలో చాణిక్య రాజులు నిర్మించినట్టు కనబడుతున్నాయి. ఆలయానికి వేలాది మంది భక్తుల తాకిడి ....

మల్లన్న పేటలో జరిగే ఉత్సవాలకు మండలం నుంచి కాకుండా ఉమ్మడి కరీంనగర్ జిల్లా అదిలాబాద్ నిజామాబాద్ జిల్లాల నుండి భక్తులు విచ్చేస్తుంటారు. ఇక్కడికి వచ్చిన భక్తులు తప్పనిసరిగా భోనం చెల్లించుకుంటారు. కొత్తగా వచ్చిన బియ్యంతో బోనం, నూనె లేకుండా అన్ని కూరగాయలతో కలిపి కూర వండి నైవేద్యంగా సమర్పిస్తారు. ఒగ్గు కళాకారుల చప్పులతో మహిళలు బోనాల్ని తలపై పెట్టుకొని ఆలయం చుట్టూ తిరిగి స్వామి వారికి సమర్పిస్తారు.

### సమగ్ర ఇంటింటి సర్వేను

# ఆన్ లైన్‌లో నమోదు చేయాలి



### -జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

**చురకలు విలేకరి, రాయికల్, డిసెంబర్ 6 :** సమగ్ర ఇంటింటి సర్వే డాటాను తప్పులు దొర్లకుండా ఆన్లైన్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్ అన్నారు.శుక్రవారం రాయికల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమగ్ర ఇంటింటి సర్వే డాటా ఎంట్రీని ఆకస్మికంగా తనిఖీ చేశారు.సమగ్ర కుటుంబ సర్వే డాటా ఆన్లైన్లో నమోదు చేసిన ఎంట్రీ డేటాను పరిశీలించారు. అనంతరం వార్డుల వారీగా పకడ్బందీగా ఆన్లైన్లో తప్పులు లేకుండా నమోదు ప్రక్రియ చేయాలని సూచించారు.వార్డు లో ఉండవలసిన డాటా కంటే ఎక్కువ మంది నమోదు అయినట్లయితే జాబితాను మళ్లీ యధావిధిగా వార్డు వారిగా సరి చేసి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఖాయ్యుం,మండల పంచాయతీ అధికారి సుష్మ, మండల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### తహసీల్దార్ కార్యాలయాన్ని

# సందర్శించిన విద్యార్థులు



**చురకలు విలేకరి, మెట్ పల్లి, డిసెంబర్ 6 :** మెట్ పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఒకేషనల్ విభాగం ఆఫీస్ అసిస్టెంట్ షిప్ కోర్సు విద్యార్థులు ఆన్ జాబ్ ట్రైనింగ్ లో భాగంగా శుక్రవారం స్థానిక ఎమ్మార్వో కార్యాలయాన్ని విద్యార్థులు సందర్శించారు. ఈ సందర్బంగా తహసిల్దార్ ఎన్. శ్రీనివాస్ తమ సిబ్బందితో కలిసి విద్యార్థులకు కార్యాలయంలో ఉన్నటువంటి వివిధ విభాగాల పనితీరును గురించి వివరించారు. డిప్యూటీ తహసిల్దార్ రాజ్ మొహమ్మద్ , బి సెక్షన్ అధికారి లక్ష్మీ ప్రసన్న, రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఉమేష్ వివిధ రికార్డుల నిర్వహణ తీరును విద్యార్థులకు అవగాహన కల్పించారు. రెవెన్యూ విభాగం కార్యాలయ నిర్వహణకు సంబంధించి విద్యార్థులకు స్వయంగా అవగాహన కల్పించిన తహసిల్దార్, సిబ్బందికి కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.వెంకటేశ్వరరావు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జమున,నవీన్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రకృతి అటవీ సంపదను కాపాడుకోవాలి



**చురకలు విలేకరి, మల్లాపూర్, డిసెంబర్ 6 :** ప్రకృతి ఆటవీ సంపదను కాపాడుకోవాలని డిప్యూటీ రేంజ్ అధికారి పద్మ సూచించారు. శుక్రవారం మండలంలోని వేంపల్లి గ్రామశివారులో లింగాలరేవు పుణ్యక్షేత్ర ప్రాంతాలను పరిశీలించారు. రైతులు పర్యాటకులు అటవీ ప్రాంతాల్లో నిప్పును పెట్టడం వల్ల జీవ మనుగడకు ముప్పు వాటిల్లు తుందని, వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల గంగపుత్ర సంఘ అధ్యక్షుడు రొడ్డ రాజు, బీట్ అధికారి ఎండి.ఇలియస్ అటవీ సిబ్బంది, రైతులు తదితరులు ఉన్నారు.

## నిత్యవసరాల అందజేత



**చురకలు విలేకరి, మెట్ పల్లి, డిసెంబర్ 6 :** మెట్ పల్లి పట్టణంలోని రేగుంట ఏరియాలో తెడ్డు ముత్తయ్య అనారోగ్యంతో మృతి చెందగా, వీరిది నిరుపేద కుటుంబమని విషయం తెలుసుకున్న ట్రస్ట్ వారు ఆ కుటుంబాన్ని పరామర్శించారు. శుక్రవారం వారికి కావలసిన నిత్యావసర వస్తువులు, బియ్యం సంచి అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు సురిగి శ్రీనివాస్, తోట శివకుమార్, సంతోష్ రెడ్డి, సన్నీ, ప్రశాంత్ పాల్గొన్నారు.

## సబ్ స్టేషన్ ఏర్పాటుకు వినతి




**చురకలు విలేకరి, ధర్మపురి, డిసెంబర్ 6 :** ధర్మపురి మండలంలోని దోనూర్ గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ విద్యుత్ ఎస్ఈ సాలియా నాయక్ కు శుక్రవారం ధర్మపురి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు సంగ నర్సింహులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటుతో చుట్టు పక్కన గ్రామాల్లో విద్యుత్ సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జంగిలి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి చేయూత




**చురకలు విలేకరి,మెట్ పల్లి, డిసెంబర్ 6 :** మెట్ పల్లి మండలం లోని వెల్లుల్ల గ్రామానికి చెందిన రాజుల సరబాయి జగ్గసాగర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబానికి ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సహాయం అందించారు.మరణించిన వారి ఇరుకుటుంబాలు నిరుపెద కుటుంబాలని తెలుసుకున్న ట్రస్ట్ సభ్యులు వారిని పరామర్శించి నిత్యావసర వస్తువులను అందజేశారు. ట్రస్ట్ అధ్యక్షుడు సురిగి శ్రీనివాస్, శోభన్ రెడ్డి,సునీల్ పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చడం కేవలం కేసీఆర్‌తోనే సాధ్యం

**-రాజ్యాంగం ద్వారా పేద ప్రజలకు శాశ్వత హక్కులు కల్పించిన మహనీయుడు అంబేద్కర్**

**-అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళు లర్పించిన మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్**



**చురకలు విలేఖరి చిగురు మామిడి డిసెంబర్ 6 :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు నెరవేర్చడం కేవలం బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ తోనే సాధ్యమని, దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు రాజ్యాంగం ద్వారా స్వేచ్ఛా, సమానత్వంతో, శాశ్వత హక్కులు కల్పించిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ అన్నారు. శుక్రవారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. ఈసందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ డా.బిఆర్.అంబేద్కర్ దళితులకే కాక ప్రజాస్వామ్య ఫలితాలు అనుభవించని వారందరికోసం పోరాటం చేసి రాజ్యాంగంలో వారందరికీ శాశ్వత హక్కులు కల్పించిన గొప్ప మహానుభావులు, పేదరికంలో పుట్టి ఉన్నత విద్యను అభ్యసించి అన్ని వర్గా ప్రజల్లో ఉన్న పేదరికాన్ని, రుగ్మతలను తొలగించడానికి కృషి చేశారన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన స్ఫూర్తిని చాటేందుకు ప్రపంచంలోనే అత్యంత మహోన్నతమైన రీతిలో వారి స్ఫురద్రూపాన్ని తెలంగాణలో అత్యంత ఎత్తయిన విగ్రహంగా నిలుపుకున్నామన్నారు. దేశ పాలనకు తన రాజ్యాంగం ద్వారా బాటలు వేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి ఘనమైన కీర్తిని చాటేందుకు దేశ చరిత్రలోనే మునుపెన్నడూ లేనివిధంగా తెలంగాణ పాలనా భవనానికి "డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ తెలంగాణ స్టేట్ సెక్రటేరియట్" అని పేరు పెట్టుకున్నామని తెలిపారు. అంటరాని వర్గాలుగా తర తరాలుగా వివక్షకు గురవుతున్న దళిత సమాజాన్ని ఆర్థికంగా బలోపేతం చేసి వారి సామాజిక గౌరవం ఇనుమడింప చేసే దిశగా, అంబేద్కర్ స్ఫూర్తితోనే నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం దళిత బంధు పథకం అమలు చేసిందన్నారు. దళిత జీవితాల్లో వెలుగులు నింపే దిశగా దళిత బంధు సత్ఫలితాలు సాధించిందని తెలిపారు. అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ అన్ని రంగాల్లో వివక్ష లేని సమ సమాజ నిర్మాణానికి అవసరమైన కృషి చేయడం ద్వారానే, అంబేద్కర్ మహనీయునికి మనం ఘన నివాళి అర్పించగలమని సతీష్ కుమార్ పేర్కొన్నారు.

# రుణం తీసుకున్న దళిత,లబ్ధిదారులకు నష్టం జరుగుతుంది

**-నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్,**

**భారత రాజ్యాంగ పుస్తకావిష్కరణ చేసిన ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్**

**-దళితులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ డిసెంబర్ 6 :** తెలంగాణ రాష్ట్రంలో దళితుల పట్ల వివక్ష చూపకుండా వారిని ఆర్థికవేత్తలుగా పారిశ్రామిక వేత్తలుగా ఎదిగించాలని అందుకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకరించాలని నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ ప్రభుత్వానికి సూచన చేశారు, భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గోదావరిఖని పట్టణంలోని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ ముందు గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్, రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ లతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా మాట్లాడారు తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి దళితులు ఆర్థికంగా ఎదిగేందుకు సబ్సిడీలు మంజూరు చేసే విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అవసరమైతే కమిషన్ ముందు రాష్ట్ర ముఖ్యమంత్రిని నిలుచోపెడతా అని అన్నారు, 48 నెలలుగా రుణాలకు సంబంధించిన సబ్సిడీలు పడక లబ్ధిదారుల సిబిల్ నష్టపోతున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు దేశ వ్యాప్తంగా 11 రాష్ట్రాల్లో అన్ని జిల్లాలలో దళితుల ఆర్థిక అసమానతల గురించి, నివేదికలు తయారు చేస్తున్నామని, దళితులకు ఏ కష్టమొచ్చిన సహించేది లేదన్నారు, వారి ఆర్థిక పురోగతి కోసం అనేక ప్రణాళికలు సిద్ధం చేశామని ప్రభుత్వపరంగా వాటిని దళిత వర్గాలకు ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు, ప్రభుత్వాలు దళిత వర్గాలకు సబ్సిడీలు మంజూరు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సాధించేది లేదన్నారు తక్షణమే వారి ఆర్థిక పురోగతి కోసం వ్యాపారవేత్తలుగా ఎదిగేందుకు ప్రభుత్వం దళిత వర్గాలకు అండగా ఉండాలన్నారు, ప్రధానమంత్రి మోడీ దశ వర్గాల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారు అన్నారు.రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ మాట్లాడారు, దళిత వర్గాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలిచిందన్నారు, బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు,రామగుండం అసెంబ్లీ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ మాట్లాడారు విషయములో అట్టడుగు వర్గాల అభివృద్ధి ధ్యేయంగా బాబాసాహెబ్ అంబేద్కర్ నిరంతరం శ్రమించారని అన్నారు, బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాధికారం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా వెల్లడించారు, బాబాసాహెబ్ అంబేద్కర్ ఆదర్శంగా తీసుకునే తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఉద్యమ నేత కేసిఆర్ పోరాటం చేశారన్నారు బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన ఆర్టికల్ ద్వారానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు, బాబా సాయి అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని బి ఆర్ ఎస్ పార్టీ కూడా దేశంలోనే ఏ ప్రభుత్వము సాహసించని విధంగా హైదరాబాదు నడిబొడ్డున 125 ఫీట్ల విగ్రహం ఏర్పాటుతోపాటు సచివాలయానికి కూడా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం పేరు పెట్టడం గొప్ప విషయం అన్నారు వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపెల్లి సతీష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, సీనియర్ జర్నలిస్టు బొంకూరి మధు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, మైస రాజేష్, రాష్ట్ర కార్యదర్శి మంతెన లింగయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఇరుగురాల కిష్టయ్య, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నాతరి రాయమల్లు, వైస్ చైర్మన్ శనిగరపు రామస్వామి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కన్వీనర్ బూడిద మహేందర్, బిజెపి రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి, కందుల సంధ్యారాణి, పోచం, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రామగుండం ఆర్జీవన్ ఏరియా ఉపాధ్యక్షులు వడ్డేపల్లి శంకర్ మాజీ జెడ్పిటిసి ఆముల నారాయణ,, బిఎంఎస్ కేంద్ర కమిటీ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిప్పారం శ్రీనివాస్ కొప్పుల శంకర్ గట్ల రమేష్, మాలెం మధు, ఏఐటీయూసీ నాయకులు రాజయ్య, కరీం, శనిగారపు చంద్రశేఖర్, మద్దెల దినేష్, ఎంఏ గౌస్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయలు ఏడుకొండలు కంది చంద్రయ్య, న రెడ్డి స్వరాజ్యం, కార్పొరేటర్లు ముస్తఫా కుమ్మరి శ్రీనివాస్ , గాదం విజయనంద్, కృష్ణవేణి, రజిత, మాదిగ లాయర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జూపాక వెంకటేశ్వర్లు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కో కన్వీనర్లు, గద్దల శశిభూషణ్, ఆకునూరి బాల అంకుష్, పోగుల రంగయ్య, ఎండి నవాబ్, పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

**-మృతి చెందిన కార్యకర్త కుటుంబానికి 2లక్షల చెక్కును అందించిన మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్**



**చురకలు విలేఖరి చిగురు మామిడి డిసెంబర్ 6 :** బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు శ్రీరామరక్షగా పార్టీ వెన్నంటే ఉండి, అన్ని విధాల సహాయకారాలు అందించడంతోపాటు, వారి బాగోగులు చూసుకునేందుకు, ఇన్సూరెన్స్ ద్వారా కార్యకర్తల జీవితానికి అభయం కల్పించిన ఘనత బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ కె దక్కుతుందని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ అన్నారు. భీమదేవరపల్లి మండలం వంగర గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త ఘనాద్రి లక్ష్మి ప్రమాదవశాత్తు మరణించగా, బీఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ ద్వారా వచ్చిన రెండు లక్షల రూపాయల చెక్కును సతీష్ కుమార్, మృతురాలి కుటుంబ సభ్యుడైన వెంకటస్వామికి చెక్కును శుక్రవారం వంగరలో అందజేశారు. హన్మకొండ జిల్లా పరిషత్ ఛైర్మెన్ డాక్టర్ మారేపల్లి సుదీర్ కుమార్ తోపాటు కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్



**చురకలు విలేఖరి డిసెంబర్ 6 :** హన్మకొండ లోని ఎర్రగట్టుగుట్ట బాలాజీ గార్డెన్ లో అక్కన్నపేటకు చెందిన గుగులోత్ రంగనాయక్ కుమారుడు ప్రవీణ్ స్వాతిల వివాహానికి హాజరయ్యారు. వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఎమ్మెస్సార్ గార్డెన్ లో ఎలకతుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన హింగ్గె రమేష్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, ఆశీస్సులు అందజేశారు.

## పేదలకు వరం సీఎంఆర్ఎఫ్

**-కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 6 :** పేదలకు వరంలా సీఎంఆర్ఎఫ్ పథకమని ఈ పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు శుక్రవారం నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే కమలాకర్ పంపిణీ చేశారు. నియోజకవర్గం లోని 195 లబ్ధిదారులకు మొత్తం రు.50,11,000/- పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో నగర మేయర్ సునీల్ రావు, కొత్తపల్లి మున్సిపల్ చైర్మెన్ రుద్ర రాజు బి ఆర్ ఎస్ పార్టీ నగర శాఖ అధ్యక్షులు చల్ల హరిశంకర్, కార్పొరేటర్లు ఐలెందేర్ యాదవ్, గుగ్గిళ్ల జయశ్రీ, నాయకులు గందె మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# సమ సమాజ నిర్మాణ దార్శనికుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్

**-రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే గంగుల**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 6 :** వివక్షకు వ్యతిరేకంగా తన జీవితకాలం పోరాడిన అంబేద్కర్ అజరామర కీర్తిని ప్రపంచానికి చాటేందుకు నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందని.. అనేక విప్లవాత్మక కార్యక్రమాలను అమలు చేసిందని, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. శుక్రవారం నగరంలోని ఎమ్మెల్యే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కమలాకర్ మాట్లాడుతూ..బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా దేశానికి వారందించిన సేవలను, అనితర సాధ్యమైన కృషిని స్మరించుకున్నారు. దేశ స్వాతంత్ర్య అనంతరకాలంలో ప్రపంచానికే ఆదర్శవంతమైన స్వయంపాలన కోసం రాజ్యాంగాన్ని అందించారని తెలిపారు. ఆర్థిక సామాజిక రాజకీయ సాంస్కృతిక తదితర రంగాల్లో అణగారిన వర్గాలకు సమాన వాటా సమన్యాయం దక్కేలా రాజ్యాంగాన్ని పొందుపరచడం లో బాబాసాహెబ్ కనబరిచిన దార్శనికత మహోన్నతమైనదని కొనియాడారు. దేశంలో రాష్ట్రాల ఏర్పాటులో భాగంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ పొందుపరిచిన ఆర్టికల్ 3, ఈ దిశగా వారి దార్శనికత,తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మార్గం చూపిందని గుర్తు చేశారు. అంబేద్కర్ చేసిన విశేష కృషిని, అందించిన స్ఫూర్తిని చాటేందుకు ప్రపంచంలోనే అత్యంత మహోన్నతమైన రీతిలో వారి స్ఫురద్రూపాన్ని తెలంగాణలో అత్యంత ఎత్తయిన విగ్రహంగా నిలుపుకున్నామన్నారు. దేశ పాలనకు తన రాజ్యాంగం ద్వారా బాటలు వేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి ఘనమైన కీర్తిని చాటేందుకు దేశ చరిత్రలోనే మునుపెన్నడూ లేనివిధంగా తెలంగాణ పాలనా భవనానికి "డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ తెలంగాణ స్టేట్ సెక్రటేరియట్" అని పేరు పెట్టుకున్నామని తెలిపారు. అంటరాని వర్గాలుగా తర తరాలుగా వివక్షకు గురవుతున్న దళిత సమాజాన్ని ఆర్థికంగా బలోపేతం చేసి వారి సామాజిక గౌరవం ఇనుమడింప చేసే దిశగా, అంబేద్కర్ స్ఫూర్తితోనే నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం దళిత బంధు పథకం అమలు చేసిందన్నారు. దళిత జీవితాల్లో వెలుగులు నింపే దిశగా దళిత బంధు సత్ఫలితాలు సాధించిందని తెలిపారు. అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ అన్ని రంగాల్లో వివక్ష లేని సమ సమాజ నిర్మాణానికి అవసరమైన కృషి చేయడం ద్వారానే, అంబేద్కర్ మహనీయునికి మనం ఘన నివాళి అర్పించగలమని పేర్కొన్నారు. వీరి వెంట బిఆర్ఎస్ నగర శాఖ అధ్యక్షులు చల్ల హరి శంకర్, మాజీ వైస్ ఎంపీపీ తిరుపతి నాయక్, నాయకులు మనోహర్, తదితరులు ఉన్నారు.

## ఎల్లారెడ్డిపేట పిహెచ్‌సి నూతన మెడికల్ ఆఫీసర్‌గా డాక్టర్ సయ్యద్ సరియా అంజుమ్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఢిసెంబర్ 06 :** ఎల్లారెడ్డిపేట పి హెచ్ సి నూతన మెడికల్ ఆఫీసర్ గా డాక్టర్ సయ్యద్ సరియా అంజుమ్ శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. హైదరాబాద్ సాధన్ మెడికల్ కాలేజీ లో ఎంబిబిఎస్ పూర్తిచేసి ఒప్పందంపై కాంట్రాక్టు బేసిక్ పై హైదరాబాద్ ప్రభుత్వ ఆసు పత్రి లో మెడికల్ ఆఫీసర్ గా పనిచేసిన ఆమెకు ఫ్రెష్ రిక్రూట్మెంట్ ద్వారా ఎల్లారెడ్డిపేట పి హెచ్ సి నూతన మెడికల్ ఆఫీసర్ గా బదిలీ చేయగా ఎల్లారెడ్డిపేట పి హెచ్ సి నూతన మెడికల్ ఆఫీసర్ గా డాక్టర్ సయ్యద్ సరియా అంజుమ్ శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు.

## మహాగర్జన కరపత్రాలు ఆవిష్కరణ



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ డిసెంబర్ 6 :** జనవరి 19న హైదారాబాద్ లో మాదిగల మహగర్జన నిర్వహించనున్నట్లు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పెర్క నవీన్ తెలిపారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్లో శుక్రవారం మహాగర్జన కరపత్రాలు ఆవిష్కరించారు. మహాగర్జన సదస్సుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కోర్ కమిటీ సభ్యులు కొత్తపల్లి దుర్గాప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కన్నూరి బాబు, జిల్లా కోశాధికారి, మంథని ఇంచార్జి కొయ్యల మొండి,పెద్దపల్లి నియోజకవర్గ ఇంచార్జి మల్లేష్, నాయకులు కాంపల్లి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# ముస్తాబాద్ పోలీస్ స్టేషన్‌లో అకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**- పోలీస్ స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి**
**- విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ తమకు కేటాయించిన గ్రామాలలో విధిగా పర్యటించాలి**
**- గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు కృషి చేయాలి**



**చురకలు విలేఖరి,ముస్తాబాద్ ,డిసెంబర్ 6 :** శుక్రవారం రోజున వార్షిక తనిఖీలో భాగంగా ముస్తాబాద్ మండల పోలీస్ స్టేషన్ను జిల్లా ఎస్పీ అకస్మిక తనిఖీ చేశారు.ఎస్సై సిహెచ్ గణేష్ స్వాగతం పలికారు, గౌరవ వందనం స్వీకరించిన ఎస్పీ అఖిల్ మహాజన్ సిబ్బంది యొక్క పోలీస్ పరేడ్ ను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ ఆవరణంలో మొక్కలు నాటారు. అనంతరం పోలీస్ స్టేషన్లోని పరిసరాల ను పరిశీలించారు.కేసుల్లో ఉన్న వాహనాలను తనిఖీ చేశారు.పోలీస్ స్టేషన్ డైరీ రిసెప్షన్ రిజిస్టర్ ని తనిఖీ చేసి మండల పరిధిలో తరచుగా నమోదవుతున్న నేరాలు,ఫిర్యాదుల తీరు తెన్నలు, కేసుల స్థితిగతులు మొదలగు అంశాలను పరిశీలించారు. నాణ్యమైన వేగమంతమైన దర్యాప్తు చేయాలని బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని సూచించారు. గ్రామ రిజిస్టర్, హిస్టరీ షీట్స్, రౌడీ షీట్స్, సస్పెక్ట్ షీట్స్, పెండింగ్ కేసు ఫైల్స్, రిసెప్షన్ విధులు, పెట్రో కార్ విధులు, కేసుల అంతర్జాల నమోదు, సీసీ కెమెరాల పనితీరు, సెక్షన్ విధులు, పోలీస్ పని విభాగాలు పరిశీలిం చారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ సేవలు పౌరులకు వేగంగా అందించాలి. ఫిర్యాదులపై వేగంగా స్పందించి ఎప్పటికప్పుడు పరిశీలన చేయాలని ,కేసులు పెండింగ్ ఉండకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి తెలిపినారు. ఒక టీం గా పని చేస్తూ లక్ష్యంతో ముందుకెళ్తే అనుకున్న విజయాలను సాధించవచ్చు అని ఎస్పీ కోరినారు. గ్రామాలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని కమ్యూనిటీ కార్యక్రమాల ద్వారా సామాజిక రుగ్మతలు, అసాంఘిక చర్యలు లాంటి అంశాలపై అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలు బెట్టింగ్లు, జూదం, గంజాయి, డ్రగ్స్ లాంటివి లేకుండా చూడాలని కోరినారు. గంజాయి,డ్రగ్స్ పై కౌన్సిలింగ్ కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాలను తరచూ సందర్శిస్తూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకొని నేర నివారణలో ముందుకు సాగాలని ప్రజలను భాగస్వామ్యం చేస్తూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలని అలాగే రోడ్డు భద్రత చర్యలను తీసుకుంటూ రోడ్డు ప్రమాదం మరణాలను తగ్గించాలని సూచించారు. అనంతరం స్టేషన్ పరిధిలోని వృద్ధులకు,మహిళలకు దుప్పట్లు మరియు యువతకు స్పోర్ట్స్ టీషర్ట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ అఖిల్ మహాజన్, డి.ఎస్.పి చంద్రశేఖర్ రెడ్డి, సీఐ మొగిలి, ఎస్సై గణేష్, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**చురకలు విలేఖరి వీణవంక డిసెంబర్ 06 :** వీణవంక మండల పరిధిలోని కొండపాక గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. వారు మాట్లాడుతూ వారు మాట్లాడుతూ.. రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ అని వారి సేవలను కొనియాడారు.కార్యక్రమంలో ఈదునూరి పైడి కుమార్ రామగుండం రాజ్ కుమార్ కార్యదర్శి రేణుక ఎండి ఫయాజ్ అలి,అరుణ్ మేడగొని శ్రీనివాస్ రాసపల్లి కుమార్ ఈదునూరి లక్ష్మణ్ అంబాటి చందు ఉన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్,డిసెంబర్ 6 :** రాజ్యాంగా నిర్మాత డా, బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు శుక్రవారం మండలంలోని ప్రజలు ఘనంగా నిర్వహించారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి, జూలపల్లిలోని ఆదర్శనగర్ లో గల అంబేద్కర్ విగ్రహానికి, గుండారంలో జూనియర్ కళాశాలకు వెళ్లే రహదారిలో గల అంబేద్కర్ విగ్రహాలకు దళిత సంఘాల నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ స్వచ్ఛంద సంస్థల నాయకులు వేర్వేరుగా పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

## బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షునితో పాటు నాయకుల ముందస్తు అరెస్టు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 06 :** మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు , హుజరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ల అరెస్టుల కు నిరసనగా హైదరాబాద్ లో బి ఆర్ ఎస్ పార్టీ ట్యాంక్ బండ్ పై శుక్రవారం తలపెట్టిన కార్యక్రమానికి వెళ్లకుండా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య,బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణ హరి, పట్టణ అధ్యక్షులు సందీప్, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు కదిరే భాస్కర్ గౌడ్ నాయకులు పరుశురాం గౌడ్, శివరామకృష్ణ తదితరులను శుక్రవారం ఎల్లారెడ్డిపేట పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు.

## రాష్ట్ర స్థాయి సీనియర్ బేస్ బాల్ పోటీలకు యూనివర్సల్ స్కూల్ విద్యార్థుల ఎంపిక



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ డిసెంబర్ 6 :** జగిత్యాల లో ఈ నెల 7 ,8 తేదీలలో జరిగే సీనియర్ బేస్ బాల్ పోటీలకు యూనివర్సల్ స్కూల్ విద్యార్థులు కె. శ్రీజ కె.అంజలీ జి. అహ్విత లు ఎంపికైనట్లు వ్యాయమ ఉపాధ్యాయుడు తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఇస్మాయిల్ మరియు ప్రధానోపాధ్యాయులు సయ్యద్ అఫ్జల్ విద్యార్థులని అభినందించారు.

# అణగారిన వర్గాల బానిసత్వ సంకెళ్లను తెంచిన యోధుడు అంబేద్కర్

**-సమ సమాజ నిర్మాణ దార్శనికుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్....**

**-బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 6:** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు మరువలేనివని , అణగారిన వర్గాల బానిస సంకళ్లను తెంచిన యోధుడు , సమ సమాజ నిర్మాణ దర్శనికుడు అంబేద్కర్ అని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కొనియాడారు. బిజెపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు సోమిడి వేణు ఆధ్వర్యంలో శుక్రవారం రోజున కరీంనగర్ లోని కోర్టు చౌరస్తాలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అంబేద్కర్ చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి మాట్లాడారు. దేశ స్వాతంత్ర్య అనంతరకాలంలో ప్రపంచానికే ఆదర్శవంతమైన స్వయంపాలన కోసం అంబేద్కర్ దేశానికి గొప్పనైన రాజ్యాంగాన్ని అందించారని తెలిపారు. ఆర్థిక సామాజిక రాజకీయ సాంస్కృతిక తదితర రంగాల్లో అణగారిన వర్గాలకు సమాన వాటా సమన్యాయం దక్కేలా రాజ్యాంగాన్ని పొందుపరచడం లో బాబాసాహెబ్ కనబరిచిన దార్శనికత మహోన్నతమైనదని కొనియాడారు. . దేశ పాలనకు అంబేద్కర్ రాజ్యాంగమే బాటలు వేసిందన్నారు. వివక్షకు వ్యతిరేకంగా తన జీవితకాలం పోరాడిన అంబేద్కర్ అజరామర కీర్తిని ప్రపంచానికి చాటేందుకు బిజెపి ఎంతో కృషి చేసిందన్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఆ దిశగా విప్లవాత్మక కార్యక్రమాలను అమలు చేసిందని తెలిపారు. అంటరాని వర్గాలుగా తర తరాలుగా వివక్షకు గురవుతున్న దళిత సమాజాన్ని బలోపేతం చేసే దిశగా అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. అంబేద్కర్ ఆశయాలను , స్ఫూర్తిని కొనసాగిస్తూ అన్ని రంగాల్లో వివక్ష లేని సమ సమాజ నిర్మాణానికి అవసరమైన కృషి చేయడం ద్వారానే, అంబేద్కర్ మహనీయునికి మనం ఘన నివాళి అర్పించగలమని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి పార్లమెంటు కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావ్, దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి బాల్ రెడ్డి,బిజెపి జిల్లా అధికార ప్రతినిధి జాన పట్ల స్వామి, దండు కొమరయ్య, రాగి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహా ప్రతిష్టాపనలో పాల్గొన్న చైర్పర్సన్



**చురకలు విలేకరి, జగిత్యాల, డిసెంబర్ 6 :** జగిత్యాల పట్టణంలోని 12వ వార్డులో గల దాసాంజనేయస్వామి ఆలయంలో విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమానికి శు క్రవారం జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు చైర్పర్సన్ కు తీర్థ ప్రసాదాలు అందించి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆనందరావు, రమేష్ రావు, రమణరావు, ప్రవీణ్ రావు, క్రాంతి, రాజేశ్, కోటేశ్వర్రావు, ప్రకాష్ రావు, విద్యాసా, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ ఎమ్మెల్యేపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



**చురకలు విలేకరి, జగిత్యాల, డిసెంబర్ 6 :** వెలమ సామాజికవర్గాన్ని అసభ్యపదజాలంతో దూషించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం జగిత్యాల వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జగిత్యాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జగిత్యాల పట్టణంలోని పద్మనాయక కళ్యాణ మండపం నుండి ర్యాలీగా బయలుదేరి పోలీస్ స్టేషన్ కు చేరుకొని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పై చర్యలు తీసుకోవాలని సీఐ వేణుగోపాల్కు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అయిల్నేని సాగర్ రావు, కార్యదర్శి దన్నపనేని వేణుగోపాలరావు. మాజీ అధ్యక్షుడు పురుషోత్తంరావు, కార్యవర్గసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సృజనాత్మకతను వెలికితీసేందుకే ఇన్ స్పైర్ మనక్



**చురకలు విలేకరి, జగిత్యాల, డిసెంబర్ 6 :** విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకే ఇన్స్పైర్ మనక్ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందని జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. శు క్రవారం జిల్లా కేంద్రంలోని ఓల్డ్ హైస్కూల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన 2024-25 ను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ జ్యోతి మాట్లాడుతూ నూతన ఆవిష్కరణలు చేసే విధంగా విద్యార్థులను ప్రోత్సహించాలని, విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి, డిఈవో కె. రాము, జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్, అధికారులు భీమయ్య, గాయత్రి, జమున, రాజమౌళి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈవిఎం గోదాంను తనిఖీ చేసిన కలెక్టర్




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 6 :** రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంపులో గల ఈవిఎం, వివిప్యాట్ గోదాంను జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బీఎస్. లత, ఆర్డీవో మధుసూదన్, తహసీల్దార్ రామ్మోహన్, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థిని అదృశ్యం

**-నిజామాబాద్లో ఆచూకీ లభ్యం...**

**-24 గంటల్లో కేసును చేధించిన పోలీసులు.**



**చురకలు విలేకరి, మెట్ పల్లి, డిసెంబర్ 6 :** మెట్ పల్లి పట్టణంలోని విజ్డమ్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న ఇబ్రహీంపట్నం మండలం అమ్మక్క పేట గ్రామానికి చెందిన విద్యార్థిని చింతల అక్షర గురువారం మధ్యాహ్నం పాఠశాల నుండి బయటకు వెళ్లి అదృశ్యమైంది. దీంతో పాఠశాల నిర్వహకులు కుటుంబసభ్యులకు ఈ విషయాన్ని తెలిపారు. శుక్రవారం విద్యార్థిని తల్లిదండ్రులు మెట్పల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ఆధారంగా దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు కేవలం 24 గంటల్లోగా కేసు చేధించి, విద్యార్థిని అక్షర నిజామాబాద్లో ఉన్నట్లు గుర్తించారు. విద్యార్థిని క్షేమంగా ఉండడంతో విద్యార్థిని తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం ఉపిరిపీల్చుకున్నారు.

## రెండిళ్లలో చోరీ



**చురకలు విలేకరి, ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 6 :** ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా గ్రామంలో రెండిళ్లలో గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. గ్రామానికి చెందిన సుదవేని సుమలత, జరుపుల కిష్టయ్యలు వారికి ఇళ్లకు తాళాలు వేసి ఇతర ప్రాంతాలకు వెళ్లగా గుర్తు తెలియని వ్యక్తులు తలుపుల తాళాలు పగులగొట్టగా చోరికి పాల్పడినట్లు. ఇబ్రహీంపట్నం ఎస్ఐ అనిల్ తెలిపారు. సుమలత ఇంట్లో 10 గ్రాముల బంగారు ఆభరణాలు, కిష్టయ్య ఇంట్లో రూ.5వేలు చోరికి గురయ్యాయని, బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

## యూత్ కాంగ్రెస్ను మరింత బలోపేతం చేయాలి



**చురకలు విలేకరి, మెట్ పల్లి, డిసెంబర్ 6 :** యూత్ కాంగ్రెస్ను మరింతా బలోపేతం చేయాలని టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు అన్నారు. శుక్రవారం మెట్పల్లి పట్టణంలో ఇటీవలే యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులైన జిల్లా అధ్యక్షుడు భీరం రాజేష్, జగిత్యాల నియోజకవర్గ అధ్యక్షుడు స్వామిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు రాజశేఖర్ రెడ్డి, పుప్పాల రాజ శేఖర్లను అభినందించి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా సుజీత్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, కాంగ్రెస్పార్టీ మరింత బలోపేతం చేయడానికి కష్టపడి పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ కూన గోవర్ధన్, నాయకులు వాకిటి సత్యం రెడ్డి, రాజారెడ్డి, దీపక్లోజ్, అందే మారుతి, అశోక్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్న ప్రసాదం అందజేత



**చురకలు విలేకరి, మల్యాల, డిసెంబర్ 6 :** జగిత్యాల జిల్లా టిఎన్జీవో అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన మిర్యాల నాగేందర్రెడ్డి, కార్యదర్శి వి.అమరేందర్ రెడ్డిలను శు క్రవారం రాష్ట్ర టీఎన్జీవో కార్యవర్గసభ్యులు, కొండగట్టు ఆలయ పర్యవేక్షకులు ఉపాధ్యాయుల చంద్రశేఖర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని కొండగట్టు ఆంజనేయస్వామి శేషవస్త్రంతో సన్మానించి ప్రసాదాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రభుత్వానికి పట్టభద్రులకు మధ్య వారధిగా వుంటా

- పట్టభద్రుల అభివృద్ధి ధ్యేయంగా మీ ముందుకు వస్తున్నా ఆశీర్వదించండి
- కనీస వేతన చట్టం అమలుకు కృషి
- పట్టభద్రుల ఇండిపెండెంట్ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు




**కరీంనగర్, డిసెంబర్ 6(చురకలు న్యూస్):** మార్నింగ్ వాకింగ్ లో భాగంగా నిజాంబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాల మైదానంలో మార్నింగ్ వాకింగ్ చేస్తూ పట్టభద్రులను కలిసి మద్దతు కోరడం జరిగింది. ఈకార్యక్రమం అనంతరం ఆర్మూరు పెద్దమ్మ తల్లిని దర్శించుకొని పట్టభద్రుల ఓటర్ అవగాహన కార్యక్రమానికి హాజరైన పట్టబద్రుల ఇండిపెండెంట్ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు పట్టభద్రుల సమస్యలను అడిగి తెలుసుకుని సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.ఫీజ్ రియంబర్స్మెంట్ విడుదల కాక చాలా కళాశాలలు మూతపడ్డాయని ఫీజు రియంబర్స్మెంట్ విడుదలకు కృషి చేస్తానని అన్నారు.22 సంవత్సరాలుగా ప్రజాసేవ ప్రజా సమస్యల కొరకు పనిచేస్తున్నానని ట్రస్మా సంఘాన్ని స్థాపించి అప్పటినుండి ఇప్పటివరకు ఎన్నో సేవా కార్యక్రమలు చేశానని,ముఖ్యంగా కరోనా టైంలో గురుదక్షిణ పేరుతో ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు 2000 రూపాయలు 25 కిలోల బియ్యం ఇప్పించానని అన్నారు. అన్ ట్రైనింగ్ టీచర్స్ కోసం కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ట్రేనింగ్ ఇచ్చేలా కృషి చేసానని పట్టభద్రుల తరఫున ప్రశ్నించే గొంతుకనవుతానని ప్రభుత్వానికి పట్టభద్రులకు మధ్య వారధిగా ఉండి పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నరు. ముఖ్యంగా ప్రైవేట్ విద్యాసంస్థల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు ఇన్సూరెన్స్ మరి హెల్త్ కార్డులకై కృషి చేస్తానని అన్నారు.పట్టభద్రుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వారి అభివృద్ధి ధ్యేయంగా మీ ముందుకు వస్తున్నానని ఎమ్మెల్సీగా కాదు మీకు సేవ చేసే సేవకుడిగా వస్తున్నాను అని అన్నారు. కనీస వేతన చట్టం అమలకు కృషి చేస్తానన్నారు. గ్రంథాలయాల బలోపేతం చేస్తాను అన్నారు ఈరోజుల్లో గ్రంథాలయాలను సరైన వసతులు పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యేవారు చాలా ఇబ్బందులకు గురవు తున్నారని,ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తాను పాలకుడిగా కాదు సేవకుడిగా మీ ముందుకు వస్తున్న ఈ కార్యక్రమంలో ట్రస్మా స్టేట్ స్పోక్స్ పర్సన్ జయసింహ గౌడ్,ట్రస్మా ఆర్మూర్ ప్రెసిడెంట్ మల్లయ్య, ట్రస్మా వైస్ ప్రెసిడెంట్ వేణుగోపాల్, ప్రవీణ్, ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం పి. సుందర్, పి. గోపి కృష్ణ , గణేష్, బబ్లు, రవికాంత్, విజయ్, ప్రకాష్, రామకృష్ణ ట్రస్మా బాధ్యులు పాల్గొన్నారు

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడు

- ఘనంగా అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు
- అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి
- నియోజకవర్గం ఇంచార్జ్ రాచపల్లి సాగర్



**జమ్మికుంట, డిసెంబర్ 6 (చురకలు న్యూస్):** తెలంగాణ అంబేద్కర్ యువ జన సంఘం హుజురాబాద్ నియోజక వర్గ ఇంఛార్జి రాచపల్లి సాగర్ ఆధ్వ ర్యంలో డా౹౹ బి.ఆర్. అంబేద్కర్ 69 వ వర్ధంతిని స్థానిక మోత్కులగూడెం చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి వారికి ఘన నివాళులు అర్పించిన తెలంగాణ అంబేద్కర్ యువ జన సంఘం నాయకులు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ పౌరులం దరికీ సమాన హక్కులు, సామాజిక న్యాయం వర్తించేలా గొప్ప రాజ్యాంగాన్ని రచించి, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి చివరి శ్వాస వరకు పోరాడిన మహనీయులు డా.బీఆర్ అంబేద్కర్ అని వారు అన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళి అర్పించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి మైస సాంబయ్య రాష్ట్ర కార్యదర్శి బత్తుల పాండు జిల్లా ప్రధాన కార్యదర్శి రాసపల్లి వంశీ జిల్లా కార్యదర్శి సలిగంటి సతీష్ దళిత నాయకులు పర్లపెల్లి నాగరాజు మైనారిటీ నాయకులు మొహమ్మద్ సజ్జు పాతకాల సంపత్ మండల నాయకులు కవంపల్లి నవీన్ పాతకల ప్రవీణ్ రాచపల్లి శ్రీనివాస్ శనిగరపు మహేష్ రాచపల్లి కళ్యాణ్ చంద్రగిరి రజినీకాంత్ చెరుకు వసంత్ శశి కుమార్ తదితరులు పాల్గొన్నారు

# జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికైన పారమిత విద్యార్థిని

**కరీంనగర్, డిసెంబర్ 6(చురకలు న్యూస్):** జాతీయ పాఠశాల క్రీడా సమాఖ్య వారి ఆద్వర్యంలో డిసెంబర్ 9 నుండి 13 వరకు డిల్లీలో జరుగనున్న 68 వ ఎస్.జి.ఎఫ్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు అండర్ 17 బాలికల విభాగంలో స్థానిక నగరంలోని పారమిత ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న విద్యార్థిని పి . రచన జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ తెలిపారు. అదే విధంగా ఇటీవల అండర్ 17 బాలికల విభాగంలో హన్మకొండలోని ప్రభుత్వ పాఠశాలలో ఎస్.జి.ఎఫ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 68 వ బాలికల బాక్సింగ్ పోటీలో పారమిత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న పి. రచన



బంగారు 9 వ తరగతి చదువుతున్న పి. సిమ్రిత రెడ్డి రజత పథకాలు సాధించారని తెలిపారు. ఈ నేపథ్యంలో బంగారు పథకం సాధించిన రచన డిసెంబర్ 9 నుండి 13 వరకు ఎస్ . జి ఎఫ్. ఐ వారి ఆద్వర్యంలో డిల్లీలో నిర్వహించబోయే జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలో కరీంనగర్ జిల్లా నుండి ప్రాతినిధ్యం వహించనున్న ఏకైక బాలిక కావడం గర్వించదగిన అంశం.ఈ సందర్భంగా జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనే విద్యార్థినిని పాఠశాల చైర్మన్ డా. ఇనుగంటి ప్రసాదరావు పాఠశాల డైరెక్టర్లు ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు, వి.యు.ఎం.ప్రసాద్, టి.యస్వి.రమణ, హనుమంతరావులు అభినందించారు. ప్రధానో పాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత సమన్వయకర్త శ్రీనాథ్, వ్యాయామ ఉపాధ్యాయులు రామక్రిష్ణ లు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్‌లో ఘనంగా శత చండీ యాగం ప్రారంభం



**కరీంనగర్, డిసెంబర్ 6(చురకలు న్యూస్ ):** చండీమాతను పూజించడం వలన సకల శుభాలతో పాటు ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని మరియు అమ్మవారిని కొలిచిన వారికి తలచిన వారికి ఎన్నో రకాలుగా లాభాలు చేకూరుతాయని పలు పురాణాల ద్వారా స్పష్టంగా అవగతమవుతుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల ప్రాంగణంలో చాలా శోభయమానంగా ఏర్పాటు చేసినటువంటి శ్రీ శతచండీ మహాయాగం ప్రారంభోత్సవం సందర్భంగా రుత్వికులతో కలిసి మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు శాస్త్రోత్తంగా వేదగోష మధ్య జ్యోతి ప్రజ్వలన చేసి యాగక్రతవును ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, పురాణాలలో అమ్మవారి విశిష్టతను చాలా గొప్పగా వర్ణించడమే కాకుండా అమ్మవారిని కొలిచిన వారికి జరిగే పలు లాభాలను స్పష్టంగా వివరణాత్మకంగా తెలియపరచడం వలన నేడు చాలామంది అమ్మవారిని పూజించడమే కాకుండా అమ్మవారి యొక్క కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయడంలో నిమగ్నమైన అని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని చెప్పారు . ఎటువంటి కష్టాన్నైనా చాలా సులభంగా ఎదుర్కొనేటువంటి శక్తి అమ్మవారికి ఉంటుందని దానికి కావలసినటువంటిది ధ్యానం పూజా కైంకరియాలని వారు గుర్తు చేస్తూ ప్రతి ఒక్కరు శక్తి కొలదిగా పూజను నిర్వహించి అమ్మవారి యొక్క కృపకు పాత్రులు కావాలని చెప్పారు. దేశ విదేశాల్లో సైతం చండీమాత యొక్క పూజ కార్యక్రమాలను చాలా అధిక సంఖ్యలో నిర్వహించడం శ్రేయస్కరమైనదని మరియు సమాజానికి ఎంతో బలాన్ని చేకూరుస్తాయని చెప్పారు.ఈ కార్యక్రమం బ్రహ్మ వేదశ్రీ డాక్టర్ గర్రపెల్లి మహేశ్వర శర్మ మార్గదర్శకమున వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన రిత్వికుల సమక్షంలో లోక కళ్యాణార్థమై సర్వజన శ్రేయస్కై ముహూర్తర కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. శనివారం పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని సాయంకాలం నిర్వహించబడునని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాలలో పాల్గొని అమ్మవారి కృపా కటాక్షములు పొంది విజయ ప్రాప్తికై సుభిక్షంగా ఉండాలని కోరారు ఉద్యోగులందరూ పదోన్నతులు పొందాలని నిరుద్యోగులు అందరూ ఉద్యోగాలు సాధించాలని వారు అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి యొక్క పూజా కార్యక్రమాలు పాల్గొని తీర్థ ప్రసాద స్వీకరించారు.

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌కు నివాళులు అర్పించిన మెండి మార్షల్

**కరీంనగర్, డిసెంబర్ 6(చురకలు న్యూస్):**
డాక్టర్ బాబాసాహెబ్ అంబెద్కర్ కు నివాళి అర్పినించిన 44 డివి జన్ కార్పొరేటర్ మార్షల్ వర్ధం తి సందర్భంగా ఆయన సేవల ను, మహానుభావాన్ని స్మరించు కున్నా మార్షల్ ఈ సందర్భంగా మాటాడుతూ,భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక న్యాయం కోసం పాటుపడ్డ మహానా యకుడు, నిమ్న జాతుల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం మనకు స్ఫూర్తినిస్తుంది. ఆయన గౌరవానికి, ఆయన సేవలకు మనం కృతజ్ఞతలు చెబుతూ, సమానత్వం, స్వేచ్ఛ, సాంఘీక న్యాయం వంటి విలువలను మనం గౌరవిస్తూ నడుచుకోవాలని . అంబెడ్కర్ దార్శనికతను కొనసాగిస్తూ, సమాజంలో మార్పు తీసుకురావడానికి మనమందరం అంకితభావంతో పని చేద్దాం.ఆ మహనీయుడు వర్ధంతి సందర్భంగా ఘన నివాళు లు అర్పించారు.

## జాతీయ ఉపాధి హామీ పథకం పై సామాజిక తనిఖీ

**జమ్మికుంట, డిసెంబర్ 6 (చురకలు న్యూస్):**
జమ్మికుంట మండలంలోని 20 గ్రామ పంచాయతీలకు సంబంధించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు 2023ఏప్రిల్1నుండి 2024 మార్చి 31 వరకు వివిధ గ్రామాలలో చేసిన పనితీరు పై 15 వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమం 2024 డిసెంబర్ 10 రోజున జమ్మికుంట మండల ప్రజా పరిషత్ కార్యా లయంలో ఉదయం 10 గంటలకు నిర్వహించ బడునని మండల పరి షత్ అభివృద్ధి అధికారి భీమేష్ తెలిపారు.. సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, కరీంనగర్, హుజురాబాద్ నియోజ కవర్గాల శాసనసభ్యులు జిల్లా గ్రామీణ అధికారులు, పాల్గొన్నారు.